# Meeting of Focal Points of India, France and UAE

July 28, 2022

# భారత్, ఫ్రాన్స్ మరియు యూఏఈ యొక్క ఫోకల్ పాయింట్లకు సంబంధించిన సమావేశం

జూలై 28, 2022

1. భారత్, ఫ్రాన్స్ మరియు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) యొక్క ఫోకల్ పాయింట్లకు సంబంధించిన త్రైపాక్షిక సమావేశం ఈ రోజు జరిగింది. భారతీయ పక్షానికి జాయింట్ సెక్రటరీ (యూరప్ వెస్ట్) శ్రీ సందీప్ చక్రవర్తి, జాయింట్ సెక్రటరీ (గల్ఫ్) శ్రీ విపుల్ సారథ్యం వహించగా, ఫ్రాంచ్ పక్షానికి ఫ్రాన్స్ యూరప్ మరియు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలోని డైరెక్టర్ (ఆసియా మరియు ఓషియానియా) శ్రీ బెర్ట్రాండ్ లార్తోలరీ, డిప్యూటీ డైరెక్టర్ (మిడిల్ ఈస్ట్ మరియు ఉత్తర ఆఫ్రికా) శ్రీ ఇమ్మాన్యుయేల్ సుక్వెట్, అలాగే ఎమిరేట్స్ పక్షానికి యూఏఈ విదేశాంగ శాఖకు చెందిన ఆర్థిక మరియు వాణిజ్య వ్యవహారాల డిప్యూటీ డైరెక్టర్ శ్రీ అహ్మద్ బుర్హయిమా నేతృత్వం వహించారు.

2. ఈ మూడు పక్షాలు ఇండో-పసిఫిక్ ప్రాంతంపై తమ దృక్పథాలను పంచుకున్నారు అలాగే సముద్ర భద్రత, మానవతా సహాయం మరియు విపత్తు ఉపశమనం (హెచ్ఏడీఆర్), బ్లూ ఎకానమీ, ప్రాంతీయ కనెక్టివిటీ, బహుళపక్ష వేదికల్లో సహకారం, ఇంధనం మరియు ఆహార భద్రత, నవకల్పన మరియు స్టార్టప్స్, నిరంతరాయ సరఫరా వ్యవస్థలు అలాగే సాంస్కృతిక మరియు ప్రజా సహకారంతో సహా త్రైపాక్షిక సహకారానికి సంబంధించి అవకాశం ఉన్న రంగాలను అన్వేషించారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో త్రైపాక్షిక సహకారాన్ని మరింత పెంపొందించుకోవడానికి తీసుకోవాల్సిన తదుపరి చర్యల గురించి కూడా వారు చర్చలు జరిపారు.

**న్యూఢిల్లీ**
**జూలై 28, 2022**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.